జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 13 | జులై | 2025 • పేజీలు : 4

## నెరవేరిన ఏజెన్సీ ప్రాంత దశాబ్దాల కల

- ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్సు ప్రారంభం




**ఇల్లెందు, జులై 12, ప్రజాజ్యోతి:** దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణం కోసం పడరాని పాట్లు పడ్డారు. మండలంలోని సర్వే తండాకు చెందిన ప్రజలు ఇల్లందు నియోజకవర్గ కేంద్రానికి వచ్చేందుకు ప్రైవేటు వాహనాలు దిక్కయ్యేవి. ఈ క్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చోరవతో శనివారం టీజీ ఆర్టీఎస్ బస్సును ప్రారంభించడం జరిగింది. దింతో ఏజెన్సీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత కొన్ని ఏళ్లుగా బస్సు సౌకర్యం లేని గ్రామాలకు

మిగతా 2 లో...





## గోదావరి వరదలపై
# ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 12, ప్రజా జ్యోతి:** గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయ సమావేశం మందిరంలో  శని వారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి ఆదేశించారు, వరద ముప్పు ఉన్న లోతట్టు గ్రామాల జనాభాను ముందుగానే గుర్తించి, తాత్కాలిక నివాస శిబిరాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, వైద్య సేవలు, శుభ్రత, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.  ప్రజల ప్రాణాలకు ఏమాత్రం హానీ కలగకుండా ఉండేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎన్ డిఆర్ ఎఫ్, ఎస్ డిఆర్ ఎఫ్ బృందాల సహాయాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. పశువుల రక్షణ, పశువులకు అవసరమైన మేత, మందుల లభ్యతను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాలను పరిశీలన చేయాలన్నారు. ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీప ఆసుపత్రిలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్స్లు అందుబాటులో ఉంచాలని, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యంపై సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు

మిగతా 2 లో...


## పిచ్చికుక్క దాడిలో బాలికకు తీవ్రగాయాలు



**బూర్గంపహాడ్, జూలై 12 (ప్రజాజ్యోతి):** పిచ్చికుక్క దాడి చేయడంతో చిన్నారికి తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రమైన బూర్గంపహాడ్ గౌతంపురంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గౌతంపురం గ్రామానికి చెందిన రెండేళ్ల చిన్నారి ఎషిక ఇంటి ముందు ఆటలాడుకుంటుండగా పిచ్చికుక్క దాడిచేసింది. ఈ దాడిలో ఎషిక ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఎషికను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలో కుక్కలు, కోతులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నా సంబంధిత పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని మండల కేంద్రానికి చెందిన ప్రజలు మండిపడుతున్నారు. రోజురోజుకు కుక్కకాటు బాధితులు ఎక్కువవుతున్నారని, తమ పిల్లలను పాఠశాలకు పంపాలన్నా వీటి బెడదతో భయబ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కోతులు, కుక్కలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిలకడగా గోదావరి ప్రవాహం...

- సాయంత్రానికి 41.2 అడుగుల వద్ద గోదావరి వరద



**భద్రాచలం, జూలై 12, ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం నిలకడగా ఉంది. ఉదయం 6 గంటలకు 40.5 అడుగులుగా ఉన్న గోదావరి 7 గంటలకు 40.7, 9 గంటలకు 40.9 అడుగులు, 10 గంటలకు 41.1, 11 గంటలకు 41.3 అడుగులకు చేరుకుని ఆ తర్వాత గంట గంటకు ప్రవాహం క్రమేపి తగ్గుతూ వస్తుంది. సాయంత్రం 5 గంటలకు 41.3 అడుగుల వద్ద గోదావరి నిలకడగా ఉన్నట్లు సీడబ్ల్యుసీ అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వదిలిన వరదనీరు తగ్గుతుండటంతో పేరూరు వద్ద గోదావరి ప్రవాహం క్రమేపి తగ్గింది. దీంతో సాయంత్రం 6 గంటలకు 41.2 అడుగులకు చేరుకుని నిలకడగా గోదావరి ప్రవాహం సాగుతోంది. వరద తగ్గుముఖం పడుతుండటంతో జిల్లా అధికార యంత్రాంగం, భద్రాచలం పరిసర మండలాల ప్రజలు వరద నిలకడగా ఉండటంతో ఊపిరిపీల్చుకున్నారు. శనివారం రాత్రికి ఈ వరద ప్రవాహం మరింతగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నెరవేరిన ఏజెన్సీ ప్రాంత దశాబ్దాల కల

(మొదటి పేజీ తరువాయి...)

బస్సులను నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు జానీ, సువర్ణపాక సత్యనారాయణ, తాటి భిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు, కార్యకర్తలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

పొంగిపొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా భారీ గేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గోదావరి వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళికలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, లోకల్ బాడీస్ అదన కలెక్టర్ విద్యా చందన, సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ మహేందర్, ఆర్ అండ్ బి ఈ ఈ రమణారావు, డిఎంహెచ్వో జయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ ఓ ఎస్ డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రేగాను పరామర్శించిన దిండిగల



**ఇల్లందు, జులై 12, ప్రజాజ్యోతి :** పినపాక మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తల్లి రేగా నరసమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ వాడు స్వగృహానికి వెళ్లి నివాళులర్పించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. రంగనాథ్, మాజీ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకులు అజ్మీరా భావు సింగ్ నాయక్, ఘాజీ, జబ్బార్, వీరాస్వామి, లలిత్ కుమార్ పాసి, వసంత్, సుందరగిరి శ్రీను, ఉపేందర్, సనా రాజేష్, శివ, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా చౌదరిని కలిసిన గోచికొండ దంపతులు






**ఇల్లందు, జులై 12, ప్రజాజ్యోతి :** కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరిని శనివారం కొత్తగూడెంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, ఐఎన్టియుసీ సెంట్రల్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్య నారాయణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నిరంతరం కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.


# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- వైద్య సమస్యలను పరిష్కరించాలి
- ప్రైవేటు వైద్య దోపిడిని అరికట్టాలి.
- ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి
- మోకాళ్ళ రమేష్
- కోలా లక్ష్మీనారాయణ



**టేకుల్లి,జూలై12,ప్రజాజ్యోతి:** ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందని నాకు తెలిపారు.వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలి అని వారు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతుంటారని వారు ఆరోపించారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పర్శిక రవి, జిల్లా సహాయ కార్యదర్శి వాంకుడోత్ మోతిలాల్, తోటకూరి సతీష్, అటికం శేఖర్, రావూరి ఉపేందర్, జోగకృష్ణ, తాటి రమేష్, కొడెం రవి, మోకాళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ.399. అడుగులకు కిన్నెరసాని నీటిమట్టం





**పాల్వంచ (టౌన్), జులై 12. (ప్రజాజ్యోతి ) :** ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద వచ్చి చేరుతుండటంతో పాల్వంచ మండలం కిన్నెరసాని జాలాశయలో నీటి మట్టం పెరుగుతుంది. 407 అడుగుల నీటి నిల్వ సామర్ధ్యం కలిగిన రిజర్వాయర్లోకి ఎగువ నుంచి 100.క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, శనివారం ఉదయం నీటి మట్టం 399.30.అడుగులకు పెరిగినట్లు ప్రాజెక్టు పర్యవేక్షణ ఇంజనీర్ తెలిపారు.

## తాపీమేస్త్రి కుటుంబానికి రూ.3వేల ఆర్ధికసాయం



**బూర్గంపహాడ్, జూలై 12 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి రాము ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబసభ్యులు పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పరివర్తన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, రూ.3వేల నగదుసాయం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాపీమేస్త్రి కుటుంబానికి సాయం అందించేందుకు అప్పన్నదాసబాబు, కృష్ణశ్రీనివాస వాల్మికిలు ముందుకు వచ్చారని తెలిపారు. సాయం అందించిన ఫౌండేషన్ నిర్వాహకులతో పాటు దాతలకు రాము కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఉపదేశకుల శశిక్షణ సదస్సులు

- పలు ప్రాంతాల నుండి పాల్గొన్న ఉపదేశులు
- పాస్ట్రల్ సెంటర్ డైరెక్టర్ పాదర్ కాకమాను రాజు



**ఆళ్ళపల్లి జూలై12.ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సియం పీఠాధిపతులు, మహా ఘనత వహించిన డాక్టర్, శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ బిషప్ తండ్రి ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధి నాయుడు పేట, వైరా, మధిర, కొత్తగూడెం, కల్లూరు, భద్రాచలం పలుపట్టణ ప్రాంతాల్లో ఆయా విచారణలో విధులు నిర్వహిస్తున్న ఉపదేశకుల శిక్షణ తరగతులు పాస్టల్ సెంటర్, జ్యోతిర్మయి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ కాకమాను రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా రెవరెండ్ ఫాదర్స్ మాధను ఆంథోనీ (ఆంధ్ర తెలంగాణ) జ్యోతిర్మయి అధ్యక్షులు. కుందూరు జోజిస్వామి, గోవిందు అరోగ్యస్వామి, వై జోజిరెడ్డి స్వామి, బ్రదర్ వరగీసు, ఖమ్మం డయాసిస్ ఛాన్సెలర్ జ్వానేస్ స్వామి, బట్టు జయరాజు స్వామి జ్యూడిషల్ విక్కార్. ఫాదర్ సోషల్ సర్వీస్ డైరెక్టర్ సురేష్ స్వామిలు హాజరయ్యారని, ఖమ్మం జ్యోతిర్మయి డైరెక్టర్ ఫాదర్ కాకుమాను రాజు తెలిపారు. అనంతరం 10-12 మూడు రోజుల పాటుగా వివిధ పట్టణాలలోని గురువుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పరిశుద్ధ బైబిల్, 7 దశల సువార్త ప్రార్థన కార్యక్రమం, ఆధ్యాత్మికంగా సంకీర్తనాలతో, దివ్యబలి పూజను సమర్పించారు. ఉజ్జీవకులకు బైబిల్లోని పునీతుల త్యాగాలు, లోతైన మర్మాలు, దర్శనాలు, సాంఘిక సేవా, చర్చ వేదిక సమీక్షల కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ ఉపదేశకుల 3 రోజుల పాటు శిక్షణ తరగతుల్లోని ఉపదేశకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, జ్యోతిర్మయి డైరెక్టర్ కాకమాను రాజు సారధ్యంలో అన్నిమౌలిక సౌకర్యాలు భోజన, మంచినీటి మౌలిక సదుపాయాలు కల్పించారు. శిక్షణలో పాల్గొన్న ఉపదేషులకు ఆధ్యాత్మిక పుస్తకాలను అందజేస్తూ, వారి సందేహాలను నివృత్తి చేస్తూ, బలపరిచారు. ఖమ్మం మేత్రాసానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన పలువురు గురువులకు, స్థానిక పాదర్లకు సైతం పూల బొకేలను అందించి, పట్టుశాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి కోఆర్డినేటర్ శౌరి, జ్యోతిర్మయి సిబ్బంది శాంతయ్య పరమ ప్రభాకర్, ఆంధ్రప్ప, పలువురి ఉపదేశకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా సిపిఐ 19వ పట్టణ మహాసభ

- వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సిపిఐ దే
- పాల్వంచ సమగ్రాభివృద్ధి, పారిశ్రామికీరణలో సిపిఐ పెద్దన్న పాత్ర
- నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి
- జిల్లా, రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
- మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు









**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 12, ప్రజా జ్యోతి**

పాల్వంచ పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ నందు సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు. తొలుత మహాసభలు ప్రారంభం సూచీకగా సీపీఐ జిల్లా కార్యదర్శ ఎస్.కె సాబీర్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐ కు ఉందని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉందన్నారు ,దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్ ముఖ్ లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచిందని బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్షా నికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి పద్మజ, డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్క అజిత్, చెన్నయ్య, శనగారపు శ్రీనివాస రావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, నిమ్మల రాంబాబు, కోరే కృష్ణ, ఎస్ ఏ రెహమాన్, కాసర్ల రామా రావు, ఎస్.కె పాషా, మడుపు ఉపేంద్ర చారి, కుర్రు రమేష్, సత్యనారాయణ, బిక్కులాల్, పద్మ, లక్ష్మీ, రాకేష్, రవి, వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్తీ అభా జన్ భాగీదారి ప్రచారంలో భాగంగా భారీ సికిల్ సెల్ స్క్రీనింగ్

- 15055 గిరిజన విద్యార్థులకు పరీక్షలు – 429 క్యారియర్‌లు, 47 రోగులు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీవో రాహుల్ ఆధ్వర్యంలో విజయవంతంగా క్యాంపుల నిర్వహణ

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 12, ప్రజా జ్యోతి :** జిల్లాలో ధర్తీ అభా జన్ భాగీదారి ప్రచారంలో భాగంగా, గడచిన వారం రోజులుగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సికిల్ సెల్ స్క్రీనింగ్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 15,055 మంది ఆశ్రమ, గిరిజన సంక్షేమ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సంతృప్తికరంగా ఫలితాలను అందించాయన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పిఒ ఐటిడిఎ, ఎన్‌సిడి ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ మధువరన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు . అన్ని పిహెచ్‌సీలు, యుపిహెచ్‌సీల ఎంఓలు, క్షేత్రస్థాయి వైద్య బృందాలు ఈ సర్వేలో భాగస్వాములై అహర్నిశలు శ్రమించారు అన్నారు.ఈ పరీక్షల ద్వారా 429 మంది క్యారియర్లు, 47 మంది సికిల్ సెల్ రోగులను గుర్తించగా, వారికి తగిన కౌన్సెలింగ్ , వైద్యసహాయం అందించనున్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా సికిల్ సెల్ ఐడి రిజిస్టర్ నిర్వహించేందుకు హెడ్‌మాస్టర్లకు సూచనలు చేశామన్నారుఆరోగ్య శాఖ ,గిరిజన సంక్షేమ శాఖల మధ్య సమన్వయం వల్ల ఈ కార్యక్రమం విజయవంతమైందని ఆమె తెలిపారు . రాబోయే వారం నుండి ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులను కూడా ఇదే నమూనాలో పరీక్షలు చేరినట్లు తెలిపారు, గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనలో ఇలాంటి క్యాంపుల నిర్వహణ ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన హెచ్ కాలనీలో ఆరోగ్య శిబిరం



**అన్నపురెడ్డిపల్లి, జూలై 12, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన పంచాయతీ పరిధిలోని హెచ్ కాలనీలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. అనంతరం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.వర్షాకాలం నేపథ్యంలో ఇళ్లలో వాడని తొట్లు, పగిలిన గిన్నెలు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా తొలగించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత కుటుంబ ఆరోగ్యానికి ముఖ్యమని ఆమె తెలిపారు.చక్కెర వ్యాధి, రక్తపోటు ఉన్నవారు ప్రతి నెల ఉపకేంద్రాల్లో పరీక్షలు చేయించుకొని మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎస్తేర్ రాణి, రామదాసు, ఆరోగ్య సహాయకురాలు రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్లో సీటు సాధించిన విద్యార్థికి అభినందన



**బూర్గంపహాడ్, జూలై 12 (ప్రజా జ్యోతి):** జవహర్ నవోదయలో శనివారం ప్రకటించిన నవోదయ ఫలితాల్లో సారపాక బ్రిలియంట్లో కోచింగ్ తీసుకుని సీటు సాధించిన విద్యార్థిని ప్రైసీని బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. గత 15 ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో ప్రతి ఏడాది నవోదయలో సీట్లు సాధిస్తూ ఎందరో విద్యార్థులు జాతీయస్థాయిలో నిలిపినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు నవోదయలో సీటు సాధించగా మూడో విద్యార్థి కూడా సీటు సాధించడం పట్ల గర్వంగా ఉందన్నారు. హెడ్ మిసెస్ స్వర్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కల్యాణం



**అన్నపురెడ్డిపల్లి, జూలై 12 ,ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రత్యేకతను పురస్కరించుకుని స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆదేశానుసారం ఆలయ సిబ్బంది భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించారు.వేదమంత్రోచ్చారణ ల మధ్య స్వామివారి కల్యాణం అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణాన్ని పూలతో శోభాయమానంగా అలంకరించారు. "గోవిం దా... గోవిందా..." నినాదాలతో భక్తులు స్వామివారిని దర్శించుకుని మహానుభూతిని అనుభవించారు.కల్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, మహాప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు కూడిన ఈ కార్యక్రమం భక్తిసాంద్రంగా సాగింది.

## భద్రాద్రిలో రేపు మెగా ఆదార్ క్యాంప్

- భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు



**భద్రాచలం, జూలై 12, ప్రజాజ్యోతి :** ఆధార్ కార్డు లో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెగా ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాన్నిఆయా మండలాల ప్రజలు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో దామోదర్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్ మండలాల ప్రజలు ఆధార్ కార్డు లో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యే కంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం, అస్వస్థతకు గురైతే అత్యవ సర చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా మండలాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , జూలై 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**భద్రాచలం, జూలై 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితురాలికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శనివారం అందజేశారు. భద్రాచలానికి చెందిన బత్తుల సమతకు రూ.20వేలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరవ్వగా ఆ చెక్కును క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం ను సన్మానించిన సేవాదళ్ మండల అధ్యక్షులు శీలం. రామ్మోహన్ రెడ్డి



**భద్రాచలం ,జూలై 12, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కా ర్పొ రేషన్ చైర్మన్‌గా పొ దెం వీరయ్య పదవి బాధ్య తలు చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సంద ర్భంగా సేవాదళ్ మండ ల అధ్యక్షులు శీలం. రామ్మోహ న్ రెడ్డ శుభా కాంక్షలు తెలియజేసారు. అనంతరం సన్మానిం చారు ఈ కార్యక్ర మంలో టీపి సీసీ జెనరల్ సెక్రటరీ నల్లపు. దుర్గ ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షులు చింతిరాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు,తమ్మళ్ల వెంకటేశ్వరరావు,శ్రీనివాస్, బంధం శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల సుధీర్,ఎడారి ప్రదీప్, అరుణ్ రాజ్, రాంప్రసాద్,శ్యామ్, అనిత్,వాసిరెడ్డి సాంబశివరావు,కొల్లాపూడి వరుణ్, మ హిళా కాంగ్రెస్ నాయకులు సరిత,జయమ్మ, పద్మప్రియ పాల్గొన్నారు.

# 15 రోజుల్లో.. ఇంటికే ఓటరు కార్డు

- కొత్త విధానాన్ని అందు బాటులోకి తెచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఓటరు నమోదును ప్రోత్సహించడానికి సరికొత్త మార్గం




**భద్రాచలం ,జూలై 12,ప్రజాజ్యోతి :** ఓటరు గుర్తింపు కార్డు ఇక నుంచి దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే నేరుగా ఇంటికే రానుంది. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడంతో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమా లకు శ్రీకారం చుడుతోం ది. ఇందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లోనే ఇంటికే ఓటరు గుర్తింపు కార్డు అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో యువతను చైతన్యపర్చేందుకు అధికారులు అవగా హన కల్పిస్తున్నారు.

### మార్పులు, చేర్పులు కూడా...

ఇదివరకే ఓటరుగా నమోదై జాబితాలో మార్పులు,చేర్పులు చేసుకునేందుకు దర ఖాస్తు చేసుకున్న వారికి సైతం 15 రోజుల్లోనే ఇంటికే ఓటరు కార్డు పం పించనున్నారు. ఇప్పుడు ఉన్న సిస్టమ్ ప్రకారం ఓటర్లకు ఎల క్ట్రోరల్ ఫొటో ఐ డెంటిటీ కార్డు చేయడానికి నెలకు పైగా సమయం పడుతుంది. దీని కోసం కేం ద్ర ఎన్నికల సంఘం నూతన ప్రామాణి క నిర్వహణ విధానాన్ని ప్రవేశపెట్టింది.

### దరఖాస్తు ఎలా చేసుకోవాలి?

18 ఏళ్లు నిండి ప్రతి ఒక్కరూ ఈసీఐ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్లోకి వెళ్లి తమ ఫోన్ నం బర్, ఈ–మెయిల్ ఐడీతో సైన్ అప్ కావాలి.క్రియేట్ చేసిన అకౌంట్ పై క్లిక్ చేసి తన పేరు,పాస్వర్డ్ నమోదు చేయాలి. తర్వా త పాస్వర్డ్ నిర్ధారించాలి. సైన్ అప్ అయిన ఈ–మెయిల్ ఐడీకి ఓటీపీ వస్తుంది. దానిని ఎంట్రీ చేసి అం దులో ఓటరు వివరాలు నమోదు చేసు కోవాలి. తర్వాత మొబైల్ నంబర్, పా స్వర్డ్ నమోదు చేసి ఓటీపీతో లాగిన్ అవ్వాలి.కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారు ఫామ్–6తో వ్యక్తిగత వివరాలు, అడ్రస్ తదితర వివరాలు నమోదు చేసి అందులో పేర్కొన్న ధ్రువ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి. అనంతరం మరోసారి వివరాలను సరి చూసుకుని సబ్మిట్ చేయాలి.

### మార్పులు, చేర్పుల కోసం ఫామ్ -8, ఓటరు పేరు తొలగించుకునేందుకు ఫామ్-7 నింపాలి.

ట్రాక్ అప్లికేషన్ స్టేటస్ పై క్లిక్ చేస్తే దరఖాస్తు చేసిన సమయంలో ఎస్ఎంఎస్ వచ్చిన రెఫరెన్స్ నంబర్ను నమోదు చేసి సబ్మిట్ చేస్తే అప్లికేషన్ స్టేటస్ ఎంతవ రకు వచ్చిందో తెలుస్తుంది.

### అర్హులు ఓటరుగా నమోదు కావాలి

- దామోదర్ రావు , ఆర్ డి ఓ , భద్రాచలం



అర్హులు ఓటరుగా నమోదు కావాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి. కేంద్ర ఎన్ని కల సంఘం సూచనల మేరకు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లోనే గుర్తింపు కార్డు రానుంది.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం




**భద్రాచలం, జూలై 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని మారుతి పారా మెడికల్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. లయన్స క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు కమలా రాజశేఖర్ సెమినార్ నిర్వహించి మాట్లాడారు. అధిక జనాభా వల్ల భూమికి కలిగే భారం, నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జీఎస్ శంకర్రావు, యోగి సూర్యనారాయణ, గట్టు వెంకటాచారి, రామలింగం,ఏఎన్చారి,కళాశాల కరస్పాండెంట్ ఎస్ఎల్ కాంతారావు,ప్రోగ్రామ్ చైర్మన్ పరిమి సోమశేఖర్లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం తొలగింపు



**ఇల్లెందు, జులై 12, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 18వ వార్డులో గల దోబీ ఘాట్ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన స్థలంలో అక్రమ కట్టడాలు కట్టారని రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో శనివా రం మున్సిపల్ సిబ్బంది కట్టదాలను తొలగించారు. దోభీ ఘాట్ కోసం కేటాయించినందున ఉన్నతాధికారులు ఆదేశం మేరకు మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు.

# కర్బూజ పండు తింటే ప్రయోజనాలు ఏంటి?



కర్బూజ. ఈ పండు తింటే శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. అధిక రక్తపోటుని తగ్గిస్తుంది. ఈ పండులో ఉన్న పోషక విలువలేంటో తెలుసుకుందాము. కర్బూజలో బీటాకెరోటిన్, విటమిన్ సి ఆరోగ్యానికి తోడ్పడి క్యాన్సర్ బారిన పడిన కణాలను తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి, శరీరంలోని తెల్ల రక్త కణాలను వృద్ధి చెందేలా చేసి రక్తంలో ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. కర్బూజ పండులో విటమిన్ ఎ కంటి సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. కర్బూజలో విటమిన్ కె, ఇ వుండటం వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. కర్బూజలో ఫోలెట్ ఉండటం వలన గుండె జబ్బుల నుండి కాపాడుతుంది.కర్బూజ జ్యూస్ తాగడం వలన మెదడుకి ఆక్సిజన్ సరఫరా బాగా జరిగి, ఒత్తిడి తగ్గి నిద్ర బాగా పడుతుంది. కిడ్నీలో రాళ్లను సైతం కరిగిస్తుంది. జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది.